ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ పాలనలో.. కరెంట్ కోతలు.. ఎండిన పంటలు

మూడు గంటలు, 10హెచ్‌పీ మోటర్లతో ముప్పు

- పెద్ద మోటర్లతో రైతులపై రూ.లక్షకుపైగా ఆర్థిక భారం
- పట్‌టేల్, పట్వారీ వ్యవస్థకు కాంగ్రెస్ బీజం
- ధరణిని తీసేందుకు కాంగ్రెస్ నేతల కుట్ర
- కాంగ్రెస్ నేతల తీరుపై రైతుల ఆగ్రహం
- 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌కే మద్దతు
- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ అంటున్న కర్ణకులు

సంగారెడ్డి నవంబర్ 22(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అంటేనే రైతుల గుండెల్లో గుబులు రేకెత్తుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో రైతులు కాంగ్రెస్ హయాంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కరెంట్‌లేక రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రైతులకు సరిపడా కరెంట్‌ను సరఫరా చేయలేకపోయింది. కరెంట్ కోతలు రైతుల పాలిట శాపంగా మారాయి. వ్యవసాయానికి ఆరు గంటల విద్యుత్ కూడా సరఫరా కాకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయాయి. బోరుబావుల కింద రైతులు సాగుచేసిన వరి, చెరుకుతోపాటు కూరగాయల పంటలకు సాగునీరు అవసరం ఎక్కువ. కరెంట్ కోత కారణంగా రైతులు సాగునీరు పెట్టకపోవటంతో పంటలు ఎండిపోయి రైతులు నష్టాలు చవిచూడాల్సివచ్చింది. కరెంట్ లేక పంటలు ఎదగకపోవటంతో రైతులు పంటలను దున్నడం లేదా పశువులకు మేత వేయటం చేశారు. కరెంట్ కోతలపై ఆగ్రహించిన రైతులు పలు చోట్ల సబ్‌స్టేషన్లను ముట్టడించి సిబ్బందిని బంధించిన సంఘటనలు ఉన్నాయి.





ఉమ్మడి రాష్ట్రంలో రైతులు పంటలు పండించుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. వరి నాటు వేసినప్పటి నుంచి నీటి తడులు పెట్టేందుకు ముప్పు తిప్పలు పడేవారు. విద్యుత్ సరిగా రాకపోవడం.. వచ్చినా లో వోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోవడం.. అధిక లోడ్‌తో ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోవడం.. వాటిని బాగు చేయించుకోవడానికి ఆయకట్టు రైతులందరూ చందాలు వేసుకోవడం నిత్యకృత్యమయ్యేది. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సాగునీటి కష్టాలు తీర్చాలని 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం 24 గంటల విద్యుత్ అవసరం లేదని, 3 గంటలు చాలని సభలు, సమావేశాల్లో పదే పదే వల్లించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవ్యవస్థంగా ఉన్న రెవెన్యూ పరిపాలనను గాడిలో పెట్టారు. భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు.. తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పైసా ఖర్చు లేకుండా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ భూములు అమ్ముకోవడం, కొనుగోలు చేసుకోవడం కోసం సులభతరంగా మారింది.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను విస్మరించిన కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంగారెడ్డి జిల్లాలో 68,048 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండేవి. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రతిరోజూ 2 నుంచి 4 మిలియన్ యూనిట్లు విద్యుత్ అవసరం. అంత విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పంపిణీ వ్యవస్థ కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేయలేకపోయారు. 24గంటల విద్యుత్ పంపిణీకి అవసరమైన సబ్‌స్టేషన్లు, పవర్‌ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్లను ఏర్పాటు చేయలేదు. 2014కు ముందు సంగారెడ్డి జిల్లాలో 220 కేవీ సబ్‌స్టేషన్ ఒక్కటి, 132కేవీ సబ్‌స్టేషన్లు పది, 33కేవీ సబ్‌స్టేషన్లు 104 మాత్రమే ఉండేవి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 132, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 18,196వేలు మాత్రమే ఉండేవి. అయితే వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయాలంటే పెద్ద సంఖ్యలో సబ్‌స్టేషన్లు, పవర్‌ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్లు అవసరం. అయితే ప్రభుత్వం నిధులు ఏర్పాటు చేయలేకపోవటంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థ కుప్పకూలింది. 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంగారెడ్డి జిల్లాలో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి రూ.1100 కోట్ల నిధులను ఖర్చు చేసింది. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. జిల్లాలో విద్యుత్‌సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన 33కేవీ సబ్‌స్టేషన్ల సంఖ్యలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెట్టింపు చేయడంతో పాటు రైతులకు 24గంటల కరెంటు సరఫరా చేసింది. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బోరుబావులు ఉన్న రైతులు రెండు పంటలు పండించుకుంటూ ఆనందంగా ఎవుసం చేసుకున్నారు.

10 హెచ్‌పీ మోటర్లు రైతులకు నష్టం

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పినట్లు రైతులు 10 హెచ్‌పీ బోరుమోటర్లు పెట్టుకోవటం సాధ్యం కాదు. ఆ మోటర్లతో రైతులకు అన్యాకలూగా నష్టమే. బోరుమోటర్ వైండింగ్, రిపేర్లు చేయటంలో నాకు పదేండ్ల అనుభవం ఉంది. వ్యవసాయానికి మూడుగంటల కరెంటు సరిపోతుందని, రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పటాన్ని విద్యారంగాన ఉన్నది. సంగారెడ్డి ప్రాంతంలో సాగునీటి సౌకర్యం లేకపోవటంతో రైతులు ఎక్కువగా బోరుబావుల కింద సాగు చేస్తారు. రైతులు అవసరానికి అనుగుణంగా 3 నుంచి 5 హెచ్‌పీ మోటర్లను బిగించుకుంటారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటంతో రైతులు ప్రస్తుతం పంటలు బాగా పండించుకుంటున్నారు. రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవటం సాధ్యంకాదు. ఆ మోటర్లతో రైతులపై ఆర్థిక భారం పడుతుంది. ఆలాగే విద్యుత్ ఎక్కువ ఖర్చు అవుతుందని, భూగర్భజలాలు తగ్గరాగా ఇంకోతాయి. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పెరిగి కాలిపోయే అవకాశాలు ఎక్కువ. 10హెచ్‌పీ మోటర్లు రిపేరు వస్తే స్థానికంగా మరమ్మతు చేయటం వీలుకాదు, ఎక్కువ అనుభవం ఉన్న వారే రిపేర్లు చేయగలుగుతారు.

– ఓంప్రకాశ్, మోటర్‌మెకానిక్, ఇస్మాయిల్‌ఖాన్‌పేట

ధరణి తీసేస్తే దళారీలదే రాజ్యం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తివేస్తామనడంతో మళ్లీ దళారీలదే రాజ్యమైతది. రైతులకు మళ్లీ అవస్థలు, ఇబ్బందులు తప్పవు. రైతులకు ఎంతో మేలు చేకూరేందుకు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ వ్యవస్థను రూపొందించి, సక్రమంగా అమలు పరుస్తున్నారు.

– చందర, రైతు బొక్కస్‌గాం, సిర్గాపూర్

మూడుగంటల విద్యుత్‌తో రైతులకు శాపం

కాంగ్రెస్ పాలనలో కరెంటు సక్కగా వచ్చేది కాదు. రాత్రిపూట దొంగ కరెంటు వచ్చేది. ఆ సమయంలో పొలాలకు నీళ్లు పెట్టుకునేందుకు కష్ట పడాల్సివచ్చేది. ఇప్పుడు బీఆర్ఎస్ సర్కారులో 24గంటల కరెంటు వస్తుండగ్గారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవు. కాంగ్రెస్ మూడుగంటల కరెంటు ఇస్తే రైతులకు కాదమే. వ్యవసాయానికి కచ్చితంగా 24గంటల కరెంటు ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయం గురించి తెలిసిన వారెవ్వరూ మూడుగంటల కరెంటు ఇస్తామని చెప్పరు. కాంగ్రెస్ పార్టీకి కర్ణాటకలో రైతులకు కరెంట్ ఇవ్వక పంటలు ఎండిపోతున్నట్లు తెలిసింది. రైతులకు మేలు చేయాలంటే కేసీఆర్‌తోనే సాధ్యం. 24గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా ఇచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారు. – బడంపేట అడివయ్య, రైతు గొడిచెర్ల



అప్పట్లో కరెంట్ కోసం బాయికాడనే..

పదేండ్ల క్రితం పంటలకు నీళ్లు పెట్టేందుకు కరెంట్ కోసం రాత్రంతా బాయికాడనే ఉండేవాళ్లం. అప్పట్లో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. పంటలు ఎండిపోకుండా చూడాలంటే రాత్రంతా మేలుకునేవాళ్లం. కరెంట్ రాగానే పంటలకు నీళ్లు పెట్టే వాళ్లం. రాత్రుళ్లో బాయికాడికి పోయే సమయంలో తొవ్వల చాలా ఇబ్బందులు పడేవాళ్లం. భయపడుతూనే వెళ్లేవాళ్లం, ఇప్పుడు ఆలాంటి పరిస్థితి లేదు. తెలంగాణకు సీఎం కేసీఆర్ కావడంతో కరెంటు సమస్యే లేదు. కరెంట్ గురించి కష్టమే లేదు. రైతులపై ప్రేమ ఉన్న ఒంటి మంచి సీఎంను మరోసారి గెలిపించుకోవాలి.

– ఆరే జగన్నాథ్, నాగిరెడ్డిపల్లి, కోహీర్ మండలం

మూడు గంటల కరెంట్‌తో ఎవ్వుసం చేయలేం..

మూడు గంటల కరెంటుతో ఎవ్వుసం చేయలేం. కాంగ్రెసోళ్లు రైతులను నిండా ముంచాలని చూస్తుండ్రు. సీఎం కేసీఆర్ సార్ ఇప్పుడు 24 గంటల కరెంటు ఇస్తున్నాడు. 5 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుని మంచిగా చెరుకు పంట పండించుకుంటున్నాం. మూడు గంటల కరెంటు ఏ మూలకు సరిపోదు, ఒక కాల్వ మోటర్లను బిగించుకోవాలని చెప్తుండ్రు. ఇది జరగని పని. పది హెచ్‌పీ మోటారు బిగిస్తే బోరు బావిలో ఉన్న నీరు మొత్తం ఉండయి. ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ పడుతుంది. స్టార్టరు, మోటరు కాలిపోతాయి. 10 హెచ్‌పీతో మాకు లాభాలు కాదు కదా, మొత్తం మోటర్ల రిపేర్‌కే సరిపోతది. ఏ గవర్నమెంట్ కేసీఆర్‌లా రైతులను చూసుకోలే. రైతుబంధు, రైతుబీమా ఉచిత కరెంటు ఇచ్చి బాగా చూసుకుంటున్నరు.

– కల్వగూల ప్రభు, ఆత్మకూర్, సదాశివపేట మండలం

ధరణితో ప్రజలకు ఎంతో ఉపయోగం

పాత రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి ధరణి తీసుకురావడంతో రైతులకు ఎంతో ఉపయోగం అవుతున్నది. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెంబడే పట్టాదారు పాసుపుస్తకంలో వివీర్ణం నమోదు అవుతున్నది. అప్పట్లో పాత పట్వారీ మార్పిడి కావాలంటే ఆఫీసుల చుట్టూ పాటు మిగతా పనులన్నీ పాడయ్యేవి. ఇప్పుడు మాత్రం దరఖాస్తు పెట్టుకోగానే, వారం రోజుల్లో కలెక్టర్ నుంచి అప్రువల్ రాగానే, స్థానిక తహశీల్దార్ పట్ట మార్పిడి చేస్తారు. అయితే ఇందులో ఎవరికి ఎలాంటి లంచం, డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కాంగ్రెస్ పార్టీ ధరణిని తొలగిస్తామనడం సిగ్గు చేటు. ధరణి ప్రక్రియ నిరంతరం కొనసాగాలి. పాంతన లేని కాంగ్రెస్ మాటలకు ప్రజలే ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతారు.

– పరమేశ్వర్, రైతు, కడ్పల్, సిర్గాపూర్ మండలం

కరెంట్ కష్టాలు తెచ్చుకోం

కేసీఆర్ సర్కార్ ఇదాం లేకుండా కరెంటు ఇస్తుంది. వాళ్ల మాటలు వీళ్ల మాటలు విని కరెంట్ కష్టాలు తెచ్చుకోం. రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంటు ఇస్తే చాలంటున్నడు గదా ఎక్క డ్నూ ఒక ఎకరం పారిచ్చి చూపియాలే. ఎనరట్ట ఏండ్ల కొద్దీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండే, అప్పు డేమో కరెంటు ఇయ్య చాతకాకపాయే, ఇచ్చే లంటే బీఆర్ఎస్ గవర్నమెంట్ ఎవుసంపోళ్లకు అంతా మంచిగనే చేస్తుంది. కరెంట్ గురించి ఎవ్వలు మాట్లాడే పనే లేదు. ఫ్రీగా 24 గంటల కరెంటు ఇస్తుంటే, కరెంట్ పోయి ఈ కాంగ్రెసోళ్లు ఎవ్వసంపోళ్లకు ఇస్తమన్నరు. ఇది మంచి పద్ధతి కాదు ఆయన మాటలు రైతులెవరూ పట్టించుకోరు.

– మల్లేశయాదవ్, మనూరు

పట్వారీలు వస్తే రైతులకు కష్టం

కాంగ్రెస్ పార్టీ ధరణిని తీసేసేసి పట్వారీలను మళ్లీ పెడితే రైతులకు కష్టాలు మొదలవుతాయి. పట్వారీలు, కౌలుదారుల మధ్య గొడవలు జరుగుతాయి. పట్వారీల నుంచి వారికి ఇష్టమైన వారి పేరు మీద భూమిని రాస్తరు. అప్పుడు అసలు పట్టాదారు చేసేదేమీ ఉండదు. పట్టా భూములు మొత్తం కొన్ని ధరణిలో వచ్చే భోర్డు భూములుగా నమోదయ్యాయి. వాటిని సరి చేస్తే రైతులకు రైతుబంధు, రైతుబీమా వస్తున్నది. ధరణి ఉండడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ధరణి ఉండడంతో

– ఉడిగి లక్ష్మాగౌడ్, నాగిరెడ్డిపల్లి, కోహీర్ మండలం

కాంగ్రెస్ బి కొంప ముంచే ఆలోచన

కాంగ్రెస్ నేతలు ఎవరూ వ్యవసాయం చేస్తున్నట్లు లేదు. అందుకే మూడు గంటల కరెంట్ చాలని దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారు. రైతు పట్ల భారం వేయడానికే 10 హెచ్‌పీ మోటరు పెట్టాలని చెప్పడం కొంపలు ముంచే యత్నాలు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయంపై అవగాహన ఉండే రైతుకు మేలు చేసే విధంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నాడు. కాంగ్రెస్ పన్నాగాన్ని ప్రతిఒక్కరూ ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలి.

– సంజీవరెడ్డి, తాళ్లపల్లి, సంగారెడ్డి అర్బన్

ధరణికోనే ప్రజలకు మేలు

గతంలో రైతులు ధరణి లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడేవారు. వాళ్ల తల్లిదండ్రుల నుంచి వచ్చే భూమిని సైతం వాళ్ల పేరుకు మార్చడానికే ఎన్నో పైరవీలు చేసేవారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ధరణితో సులువుగా పట్టా చేసుకుంటున్నారు. ఎవరికీ ఒక్కపైసా ఇవ్వకుండానే నేరుగా తమ భూమి హక్కులు పొందుతున్నారు. ధరణితో మన భూమి పై హక్కులు మనకే ఉండడం అనేది కేసీఆర్ ఆలోచన, దీంతో ప్రతి రైతు సంతోషంగా ఉన్నాడు.

– బి.బాబు, జెరంగానగర్, రాయికోడ్ మండలం

ఓట్ల కోసం రైతులను ఆగం చేయొద్దు

కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం రైతులను ఆగం చేయాలని చూసినా నమ్మే స్థితిలో లేం. 70 ఏండ్లుగా వ్యవసాయం చేస్తున్నా, ఏ ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక రైతులకు మేలు జరిగింది. 24 గంటల కరెంట్‌తో పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోసం ఎదురు చూసే వాళ్లం. అర్ధరాత్రి పొలాలకు నీరు పెట్టే వాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు సంతోషంగా ఉన్నాం. రైతులకు 3గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెసోళ్లకు ఓటు ద్వారానే తగిన బుద్ధి చెప్పాలి. మాకు ఉన్న మోటర్లు చాలు 10 హెచ్‌పీ మోటర్లతో మాకు పని లేదు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మళ్లీ మా బతుకులు ఆగం చేసుకోం. రైతులకు అన్ని విధాల అండగా ఉంటున్న బీఆర్ఎస్‌కే నా ఓటు.

– బంటు సత్తయ్య, రైతు, చిద్రుప్ప గ్రామం, కంది మండలం, సంగారెడ్డి జిల్లా

ధరణితో ఎంతో ఉపయోగం....

తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణితో రైతులకు ఎంతో ఉపయోగం. కాంగ్రెస్‌కు ఓటేస్తే ధరణి తీసేస్తే రైతులు అనేక ఇబ్బందులకు గురవుతారు. ఎప్పట్లోకప్పుడు రైతులకు కావాల్సిన సమాచారం ధరణి పోర్టల్‌లో ఉంటుంది. రైతు బంధు, రైతుబీమా వంటి కేసీఆర్ పథకాలను ఆదుకునే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే. రైతుల మధ్యకు ఎప్పట్నికీ కేసీఆర్‌లే ఉంటారు. కాంగ్రెసోళ్లు తీసుకువచ్చే కొత్త విధానంతో రైతులకు పాత పరిస్థితులే తొయ్యాలి. ధరణితో రైతులకు పాత పరిస్థితులే తొయ్యాలి. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లుస్తే దళారుల వ్యవస్థ మొదలై, రైతులకు ఇబ్బందులు తప్పవు. ధరణి కొనసాగిస్తేనే రైతుల భూములు భద్రంగా ఉంటాయి.

– జోగు చంద్రయ్య, రైతు, పెద్దగోప్‌లారం, మనిపల్లి మండలం

మూడు గంటల కరెంటు దండుగ

మూడు గంటల కరెంటు ఇప్పుడు దండుగ. రేవంత్‌రెడ్డి మాటలు ఎవుసంపోళ్ని ఎక్కిరించినట్లు ఉన్నయి. మన దిక్కు చాలా మట్టుకు ర్యాగడి భూములే. మూడు గంటల కరెంటు ఇస్తే కాల్వ మందం పారతయి. మడిలల్లు నీళ్లు పారలంటే ఇప్పుడిచ్చే 24 గంటలే కరెక్టే. ఎనకటికి కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు కరెంటు కథ చూడలేదా. కోతల మీద కోతలు బెట్టి ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెల్వని పరిస్థితి ఉండే. ఇగ గిర్దేమో మూడు గంటలల్ల ఎకరం పారతదని కొత్త ముచ్చట చెప్తుండ్రు. ఎప్పుడన్న మడిలల్ల దిగి నీళ్లు పారబెడ్తేనే గదా తెలిసేది. ఉత్తగనే గాలికి మాట్లాడి కాపోళ్లను పరేషాన్ చేసుడు కాకపోతే ఏంది. కేసీఆర్ గవర్నమెంట్ సబ్‌స్టేషన్లను పెంచి, త్రీఫేజ్ వైర్లు గుంజి ఒక్క రూపాయి బిల్లు లేకుండా 24 గంటలు కరెంటు ఇస్తుంటే రేవంతెర్రిశేకం నొస్సి. చాతైతే ఇంక ఇంతకంటే మంచిగ చేస్తా అని చెప్పాలే గని మూడు గంటలు కరెంటు చాలని చెప్పుడేంది. అంటే ఎవుసాపోళ్లు మంచిగైతుండే చూడజాలక మాట్లాడుతున్నట్లా ఏంది. మూడు గంటల కరెంటు అంటే రైతులెవరూ ఒప్పుకునే పరిస్థితి లేదు. మాశ్రైతే ఇప్పుడే బాగుంది.

– బేగరి శంకర్, జి.చుకానా, నారాయణఖేడ్ మండలం

10 హెచ్‌పీ మోటర్ల అవసరమేంది..

పొద్దాక కరెంటు ఇయ్యంగ 10 హెచ్‌పీ మోటర్లదేం అవసరం. బాయిల కాడ 10 హెచ్‌పీ మోటర్లు పెడితే పొలాలు జల్లీ పారతయని ఎనకట్ల అవి పెడుతరు. ఇప్పుడన్నీ బోర్లేనాయే ఆ మోటర్లతోని నీళ్లు గుంజితే ఏందాక ఆగుతయి. ఎప్పటికి కరెంటు ఉంటే 5 హెచ్‌పీ మోటర్లతోని అవసరం కొద్ది నీళ్లు పారబెట్టుకోవచ్చు. 10 హెచ్‌పీ మోటర్లతోని కరెంటు ఎక్కువ కాల్తది, ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడ్ పడి కరెంట్ ప్రాబ్లం రావచ్చు. బోర్లల్ల నీళ్లు పట్టిపోతయి. ఏ మోటరు పెడితే ఎవుసపోనికి సొల్ల ఉంటదో తెలుసుకుని మాట్లాడాలే, ఎటు బడితే అటు మాట్లాడి మమ్మలను ఆగం చేయొద్దు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయినంక ఎవుసపోల్లకు అంతా మంచినే చేస్తుండు. ఆయనకు మంచి పేరు వచ్చుడు ఓర్వక ఏదన్నా చెప్తరు. రేవంత్‌రెడ్డి మాటలు రైతులెవరూ నమ్మరు.

– సుభాశ్‌రావు, అనంతసాగర్, నారాయణఖేడ్ మండలం

మూడు గంటల కరెంట్‌తో కాల్వలు కూడా తడిసెంది లేదు

కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు అన్నీఇన్నీ కావు. కంటి నిండా నిద్ర ఉండేది కాదు. కరెంట్ కోసం వ్యవసాయ బావుల వద్ద రాత్రంతా కాపుకాసేది. రాత్రుళ్లు పాలంవద్ద పాములు, తేళ్లు కరిచి ఎంతో మంది రైతులు చనిపోయిన్రు. గా బాధలు మళ్లీ రైతులకు రావద్దు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ బాధలు తీరినయి. 24 గంటలు ఉచితంగా నాణ్యమైన కరెంట్ సరఫరా ఇస్తున్నరు. పంటలు సాగు చేసేందుకు 24 గంటలు ఎందుకు? మూడు గంటల చాలదా అని కాంగ్రెస్ నాయకులు అంటున్నరట..? ఎట్ల సరిపోతది, వాళ్లు ఎన్నడన్నా ఎవుసం చేసిండ్రా..? ఆ పార్టీ నాయకులు చెప్పే మాటలకు మోసపోం. 24 గంటలు ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తున్న బీఆర్ఎస్నే మాకు కావాలె.

– పురుషోత్తంరెడ్డి, పస్తాపూర్, జహీరాబాద్ మండలం

ధరణితో సేవలు సులభం..

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులకు సేవలు సులభమయినయ్. గత ప్రభుత్వాల హయాంలో గ్రామస్థాయిలో ఉన్న వీఆర్వో వ్యవస్థతో అన్నదాతలు ఇబ్బందులు పడ్డరు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల వ్యవస్థను తహసీల్దార్లకు బదిలీ చేయడంతో రైతులకు సులభంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నయ్. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. మీసేవలో రిజిస్ట్రేషన్కు సంబంధించిన వివరాలు నమోదు చేసుకున్న తర్వాత, తేదీ ప్రకారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ల పూర్తి చేసుకుని ఇంటికి చేరుకుంటున్నరు. ఇలాంటి సేవలు ధరణితోనే సాధ్యమైనవి. కాంగ్రెసోళ్లు ఎన్నికల కోసం రైతాంగాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాత కాలపు విధానాలు తెస్తామని ప్రకటించడం సిగ్గుచేటు.

– చింతల సాయన్న, రైతు, ఘనల్‌వాడి, సంగారెడ్డి మండలం

ధరణి తీసేస్తే రైతులకు ఇబ్బందులు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తే రెవెన్యూ అవినీతి పెరుగుతుంది. అటు ఆఫీసర్లకు ఇటు దళారులకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. రైతులు కోర్టులు, పోలీస్టేషన్ల చుట్టూ తిరిగి సమస్యల గుండంలో పడిపోతారు. కాంగ్రెస్ ఇస్తున్న హామీలు కౌలు రైతుల పొట్ట కొట్టేలా ఉన్నాయి. సీఎం కేసీఆర్ సార్ ప్రభుత్వం రూపొందించిన ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కాంగ్రెస్ పాత పద్ధతితో పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అనుకోవడం ప్రజలకు ఇబ్బందుల్లో నెట్టడమే అవుతుంది. – అంజి, శాపూర్, రాయికోడ్ మండలం

కాంగ్రెసోళ్లు తప్ప తోవ పట్టిస్తున్నరు

కాంగ్రెసోళ్లు రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నరు. ఇప్పుడు రైతులకు అన్నివిధాలా సంక్షేమ పథకాలు అందుకుంటుగా, ఏ రైతన్నా ఆ పార్టీ నాయకులు చెప్పే మాటలు నమ్ముతారా? ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు తీసుకొని కూడా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో నమ్ముతారా? మూడు గంటల్లో ఎకరం పాలం కూడా తడవదు. 10 హెచ్‌పీ మోటరు బిగించి, అందరూ ఒకేసారి మోటర్లు స్టార్ట్ చేస్తే ఓల్టేజ్ సరిపోతుందా? మోటర్లు ఒకే మారు రన్ అవుతే లోడ్ అధికమై కాలిపోతాయి. ఇప్పుడున్న 24గంటల సరఫరాతో రైతులు సుఖంగా ఉండడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. బీఆర్ఎస్‌కే ఓటేసి గెలిపించుకుంటే రైతులు సుఖంగా ఉంటారు. – సత్యం, రైతు, గోసాయిపల్లి, సిర్గాపూర్ మండలం

అప్పటి కంటే ఇప్పుడే బాగుంది....

తెలంగాణలో ముందుకంటే వ్యవసాయం కేసీఆర్ సార్ సీఎం అయినంకనే బాగుంది. చాలా రోజుల నుంచి వ్యవసాయంపై ఆధారపడే ఉన్నాం. గతంలో వ్యవసాయం చెయ్యాలంటే వడ్డీ వ్యాపారుల దగ్గరకు పోయి మిత్తికి అప్పులు తెచ్చుకునేవాళ్లం. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి పెట్టుబడుల కోసం రైతుల కష్టాలను గుర్తించి రైతుబంధు పథకం ద్వారా పైసలు ఇస్తుండు. ఎవుసం అప్పటికంటే ఇప్పుడే బాగుంది. 24 గంటల కరెంట్‌తో మస్తు మంటలు పండిస్తున్నం. అన్ని రకాల పంటలకు సీఎం కేసీఆర్ సార్ మద్దతు ధర కల్పిస్తున్నారు.– విజయ్ కుమార్, రైతు, హైదర్‌పూర్, మునిపల్లి మండలం

ధరణి తీస్తే ఆగమాగం అయితవి

కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తమంటున్నరు. ధరణి తీస్తే రైతులు అంతా ఆగం అయితాయి. అప్పుడున్నట్టువంటి పాత రోజులు వస్తాయి, పట్వారీలు ఉన్నప్పుడు ఆఫీసుల సుట్టూ ఎట్లా తిరిగినమో మళ్ల అట్ల తిరగాల్సి వస్తది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారు రైతుల ఇబ్బందులు తీరాలని ధరణి తీసుకువచ్చారు. ఇప్పుడు రికార్డులు భద్రంగా ఉన్నాయి. పాత రోజులు రావాలని ఎవ్వరూ కోరుకోరు. ఇప్పుడు ఉన్నట్టువంటి పరిస్థితులలే బాగున్నాయి. – జూకంటి సాయిలు, రైతు, మనూరు